రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహం, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ.. ఐటీ, సాంకేతిక రంగాలను అభివృద్ధి చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. ప్రజల కోసం పోరాడిన గొప్ప మానవతావాది, రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్ రూరల్: రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్


సాక్షి, మహబూబాబాద్: నర్సింహులపేటలో..


మరిపెడలో..


పెద్దవంగరలో..


కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ)లో..


బయ్యారం: నివాళులర్పిస్తున్న నాయకులు


గూడూరులో..


దోర్నకల్‌లో..


గార్లలో..

క్లుప్తంగా

ఏఓల బాధ్యతల స్వీకరణ

నెల్లికుదురు: ఏఓగా షేక్ యాస్మిన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన నెలకుర్తి రవీందర్‌రెడ్డి ఖిలావరంగల్‌కు బదిలీ అయ్యారు.

గూడూరు ఏఓగా అబ్దుల్ మాలిక్

గూడూరు: మండల ఏఓగా ఎండి అబ్దుల్ మాలిక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఏఓ రాకేశ్ హనుమకొండకు బదిలీపై వెళ్లారు.

ఏఈఓల బాధ్యతల స్వీకరణ

పెద్దవంగర: మండలంలోని చిట్యాల క్లస్టర్ ఏఈఓగా గడల రాజు, అవుతాపురం క్లస్టర్ ఏఈఓగా విశ్వశాంతి మంగళవారం నూతన ఏఈఓలుగా బాధ్యతలు స్వీకరించారు. రుణమాఫీ కాని రైతులు అవుతాపురం క్లస్టర్ పరిధిలో 72888 91725, పెద్దవంగర క్లస్టర్ పరిధిలో 72888 91726, చిట్యాల క్లస్టర్ పరిధిలో 72888 91724 గల నంబర్లను రైతులు సంప్రదించాలని పేర్కొన్నారు

అవార్డుల ప్రదానం


శంకర్ ఉపేందర్

కురవి/మహబూబాబాద్ రూరల్: కురవి మండలంలోని మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఎరబోయిన శంకర్‌కు ట్రావెల్ విభాగంలో బెస్ట్ ఫొటో అవార్డు అందుకున్నాడు. అలాగే మానుకోట జిల్లా కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ డప్పు ఉపేందర్ యాని సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ అవార్డు అందుకున్నాడు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీలోని విజయవాడలో సోమవారం రాత్రి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్: రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు తీసుకున్న ఐఏఎస్ అధికారి ఉదయ్ కుమార్‌ను రాష్ట్ర దడవాయిల సంఘం అధ్యక్షుడు సరసాని సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం నాయకులు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో కలిసి సన్మానించారు. సంఘం సమస్యలు పరిష్కరించాలని కోరారు.

రహదారికి మరమ్మతులు



నెల్లికుదురు: మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో రహదారి గుంతలమయంగా మారడంతో మంగళవారం తొర్రూరు సీఐ జగదీష్, ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో కంకరతో మరమ్మతులు చేయించారు.

అంధకారంలో మానుకోట

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని ప్రధాన జంక్షన్లు, పలు కాలనీల్లో వీధిలైట్లు లేక అంధకారంగా మారుతున్నాయని సీపీఐ ఆధ్వర్యంలో టార్చ్‌లైట్లు, సెల్‌ఫోన్ లైట్లతో మంగళవారం రాత్రి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బి.అజయ్‌సారథిరెడ్డి, కుమార్, వెంకన్న, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్ పాల్గొన్నారు.

స్తంభించిన ట్రాఫిక్



దోర్నకల్: పట్టణంలోని బ్యాంక్ స్ట్రీట్‌లో తరచూ ట్రాఫిక్ స్తంభించడంతో రాకపోకలకు అంతరాయం కలిగి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం రుణమాఫీకి సంబంధించిన రైతులు పెద్దసంఖ్యలో తరలివచ్చి రోడ్లపై వాహనాలను నిలపడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

అటెన్షన్ ప్లీజ్



'నో' సిగ్నల్

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్, మదర్ థెరిస్సా సెంటర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన సిగ్నళ్లు 6నెలలుగా పని చేయడం లేదు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా అవి నిర్లక్ష్యానికి గురవుతూ రోజురోజుకు పనికిరాకుండా తయారవుతున్నాయి.

ప్రశ్నించాల్సిన అధికారుల పేర్లు :
నోముల రవీందర్, మున్సిపల్ కమిషనర్,
ఫోన్ నంబర్ 98499 03608
పెండ్యాల దేవేందర్, టౌన్ సీఐ,
ఫోన్ నంబర్ 87126 56930

రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి

కురవి: రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ సక్రమంగా అమలయ్యే విధంగా చర్య తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆమెడ నాగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రూ.2లక్షల రుణమాఫీ సక్రమంగా అమలు కావడంలేదని తెలిపారు. కేవలం 50శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు, మండల కార్యదర్శి మలేడి కోటయ్య, నాయకులు ఉప్పలయ్య, మల్సూర్, కృష్ణయ్య, మాలోత్ కిషన్‌నాయక్, మల్లయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాస్

దంతాలపల్లి: రైతులకు పూర్తిస్థాయిలో రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గునుగంటి మోహన్, శ్రీను, వెంకటరామ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం


అవగాహన కల్పిస్తున్న షీటీం సిబ్బంది

నెల్లికుదురు: విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూర్ డీఎస్పీ సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్‌లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం మహిళా భద్రత, సైబర్ క్రైం, ట్రాఫిక్, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్, వాట్సాప్ గ్రూపులనుంచి వచ్చిన లింకులను ఓపెన్ చేసి ప్రమాదంలో పడొద్దన్నారు. చిన్న పిల్లలకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. సమస్య ఉంటే షీ టీం వాట్సాప్ నంబర్లు 87126 56935, 79011 42009 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ జగదీశ్, ఎస్సై రమేశ్ బాబు, షీటీం ఎస్సై సునంద పాల్గొన్నారు.

ఆడపిల్లలు సవాళ్లను అధిగమించాలి

తొర్రూరు: సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ఆడపిల్లలు ధైర్యంగా ఎదుర్కోవాలని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నాగవాణి అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో 'ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు-పరిష్కార మార్గాలు' అనే అంశంపై మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సేవా తరుణి అధ్యక్షురాలు మాదవపెద్ది వాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నాగవాణి మాట్లాడారు. కార్యక్రమంలో ఎఫ్‌డబ్ల్యూసీ ఛార్టర్ ప్రెసిడెంట్ వి.శారద, జోన్ చైర్‌పర్సన్ శ్రీదేవి,


మాట్లాడుతున్న నాగవాణి

హెచ్‌ఎం జెల్ల లక్ష్మీనారాయణ, సేవా తరుణి ప్రధాన కార్యదర్శి ఆమంచి రాధిక, కోశాధికారి గాదె మణి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

కేసముద్రం: మండల కేంద్రంలోని హరిహరగార్డెన్స్‌లో లయన్స్‌క్లబ్ కేసముద్రం, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య హాజరై మాట్లాడారు. లయన్స్ క్లబ్ సభ్యుడు మడిపెద్ది వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, ఎస్సై మురళీధర్ రాజు, క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం అర్హులైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ రామారావు మంగళవారం తెలిపారు. ఉపాధ్యాయులు తమపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు, కోర్టు కేసులు లేవని ఎంఈఓ ప్రతిపాదనలతో ధ్రువీకరించి ఈ నెల 28వ తేదీలోగా డీఈఓ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

మినీ వాటర్ కూలర్ ఏర్పాటు



కేసముద్రం: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మినీ వాటర్ కూలర్‌ను మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై మురళీధర్ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశిబిరం

పెద్దవంగర/కురవి: పెద్దవంగరలో జనవికాస, కురవి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రమ, కిరణ్, రాధాకృష్ణ, విరాజిత, శ్రీహరి, ఆశకార్యకర్తలు కళమ్మ, శైలజ పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

మరిపెడ రూరల్: గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణకు చర్య చేపట్టాలని జెడ్పీ సీఈఓ నర్మద అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని ఆనెపురం ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో శానిటేషన్, పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. డ్రెయినేజీలు శుభ్రం చేయాలని చెప్పారు. దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలన్నారు. వీధి దీపాలు వెలిగేలా చూడాలని కార్యదర్శులకు సూచించారు. వైరల్ జ్వరాల వ్యాప్తి నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ, పంచాయతీ కార్యదర్శి రామోజీ, మాజీ సర్పంచులు వీరన్న, సూరనాయక్, కారోబార్ జానీమియా పాల్గొన్నారు.


ఆనెపురంలో పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ నర్మద

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

నెహ్రూసెంటర్: జూనియర్ డాక్టర్‌పై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోండ్ర ఎల్లయ్య మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిరసన తెలిపారు. పశ్చిమబెంగాల్ సీఎం రాజీనామా చేయాలని గిరిజన సామాజిక వేదిక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, గుగులోత్ బీమానాయక్, దుడ్డెల రామ్మూర్తి, మనోహర్ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ..

కోల్‌కతాలో జరిగిన అఘాయిత్యాన్ని నిరసిస్తూ సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. నాయకులు వెంకన్న, లింగ్యా, పాపయ్య, రజిత పాల్గొన్నారు.

కురవి: డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు కొలిపాక వీరేందర్, మానస, ప్రవళిక, నర్మద, అక్షిత, వైష్ణవి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జాగ్రత్తగా ఉండాలి

దంతాలపల్లి: ప్రజలు డెంగీ, చికెన్‌గున్యా లాంటి విషజ్వరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఎంపీడీఓ వివేక్‌రామ్ అన్నారు. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ఇటీవల పలువురు జ్వరాల బారిన పడ్డారు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ, స్థానిక వైద్యులతో గ్రామంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఎంపీఓ అప్సర్‌పాషా, కార్యదర్శి సృజన పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల అందజేత

కేసముద్రం: మండలంలోని కల్వల జెడ్పీహైస్కూల్‌కు, రిటైర్డ్ టీచర్ ఎర్రబోయిన వెంకటేశ్వర్లు మంగళవారం రూ.20వేల విలువైన కుర్చీలను అందజేశాడు. కార్యక్రమంలో హెచ్‌ఎం బండారు నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుక్కల బెడదను నియంత్రించాలి

తొర్రూరు: పట్టణంలో కుక్కల బెడదను నియంత్రించాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ కోరారు. ఈమేరకు పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ శాంతికుమార్ బీజేవైఎం, బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, నాయకులు భరత్, సందీప్, జగదీష్, శోభన్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నెహ్రూసెంటర్: విద్యుత్‌శాఖలో ఒకేదఫాలో పదోన్నతులను కల్పించడంతో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి చిత్రపటానికి విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం వద్ద ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి

మహబూబాబాద్ అర్బన్: మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులతో మానవహారం నిర్వహించారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

కొత్తగూడ: మండలంలోని రోడ్లకు మరమ్మతులు త్వరగా పూర్తిచేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వాసం సారయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పలు రోడ్లను వారు పరిశీలించారు.

రైతులు ఆందోళన చెందవద్దు

దంతాలపల్లి /నెల్లికుదురు: రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దని ఆయా మండల వ్యవసాయ అధికారులు వాహిని, షేక్ యాస్మిన్ అన్నారు. మండల కేంద్ర రైతువేదికలో మంగళవారం వారు మాట్లాడారు. రుణమాఫీ కానివారు వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

కొత్తగూడ: వర్షానికి నేలవాలిన మొక్కజొన్న పంటను ఏఈఓ అరవింద్ మంగళవారం పరిశీలించారు. జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు రేణ్యతండా సమీపంలో నేల వాలిన మొక్కజొన్న పంట వివరాలను సేకరించి నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 20మంది రైతుల పొలాలు దెబ్బతిన్నట్లు గుర్తించామని తెలిపారు.

క్రైం కార్నర్..

నలుగురి మృతికి కారకుడైన డ్రైవర్‌కు జైలు

తొర్రూరు: నిర్లక్ష్యంగా లారీ నడిపి నలుగురి మృతికి కారణమైన ఓ లారీ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత తీర్పు ఇచ్చినట్లు ఎస్సై జి.ఉపేందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా గోదావరిఖనికి చెందిన కందుల రమేశ్ లారీ నడుపుతూ జీవనం సాగించేవాడు. 2013లో అతి వేగంగా లారీ నడుపుతూ మండలంలోని పోలెపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఓ ఆటోను ఢీకొట్టాడు. ఆటోలో ఉన్న నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించగా మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై నెల్లికుదురు మండలం బ్రాహ్మణకొత్తపల్లి వాసి నలమాస మహేష్ ఫిర్యాదుతో అప్పటి ఎస్సై సీహెచ్ కరుణాకర్ రావు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జడ్జి సదరు లారీ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

వరకట్న వేధింపు కేసులో ఆరుగురికి..

మరిపెడ: వరకట్నం వేధింపు కేసులో ఆరుగురికి మూడేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధిస్తూ జడ్జి మట్ట సరిత మంగళవారం తీర్పునిచ్చారు. మరిపెడ ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. 2022 సంవత్సరంలో మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం కాలనీకి చెందిన ప్రవళిక భూపాలపల్లికి చెందిన మల్లెల రాజశేఖర్‌తో వివాహం జరిగింది. అనంతరం అదనపు కట్నం తీసుకురమ్మని కుటుంబమంతా వేధించగా ప్రవళిక మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మల్లెల రాజశేఖర్, అతని కుటుంబ సభ్యులకు మూడేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారని ఎస్సై తెలిపారు.

దొంగతనం కేసులో ఒకరికి..

మరిపెడ రూరల్: దొంగతనం కేసులో ఓ నిందితుడికి జైలు శిక్షతోపాటు జరిమానా విధిస్తూ జడ్జి సరిత మంగళవారం తీర్పు వెల్లడించారు. ఎస్సై సతీష్ వివరాల ప్రకారం.. 2014వ సంవత్సరంలో చిన్నగూడూరు మండలం మంగోరిగూడెం గ్రామానికి చెందిన గాడిపెల్లి నారాయణ ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, రూ. 60వేలు అపహరించాడు. దీంతో బాధితుడు నారాయణ మరిపెడ పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా అప్పటి సీఐ కరుణసాగర్ రెడ్డి కేసు నమోదు చేశాడు. మంగోరిగూడెం గ్రామానికి చెందిన బానోతు బాలాజీని నిందితుడిగా తేల్చి మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య

కురవి: అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని స్టేషన్‌గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన మాలోత్ సునీత(35) కొంత కాలంగా సునీత అనారోగ్యంతో బాధపడుతుంది. చికిత్స చేయించుకున్నా నయం కావడం లేదు. ఆర్థికంగా ఇబ్బంది అవుతుండడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న గడ్డి మందును తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందినట్లు వివరించారు. మృతురాలి భర్త కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

విద్యుదాఘాతంతో మేస్త్రీ మృతి


మారేశ్ మృతదేహం

మహబూబాబాద్ రూరల్: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మేస్త్రీ మృతి చెందిన సంఘటన మండలంలోని ఇందిరానగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. రూరల్ ఏఎస్సై పెద్దిరెడ్డి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట మండలం దుర్గపాడు గ్రామానికి చెందిన కోర్సం మారేశ్ (30) విద్యుత్ సరఫరా నిమిత్తం ఏర్పాటు చేసే డీబీలకు నంబర్లు వేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసే పనిచేస్తుంటాడు. ఈక్రమంలో మంగళవారం సాయంత్రం మండలంలోని సింగిలాల్ తండాకు వెళ్లే దారిలో ఉన్న ఓ డీబీ వద్దకు వెళ్లాడు. విద్యుత్ సరఫరా ఉందా, లేదా అనే విషయాన్ని తెలుసుకోకుండా మారేశ్ డీబీకి నంబర్ వేస్తుండగా విద్యుదాఘాతంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల ప్రజా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు షరీఫ్ ఘటన వివరాలపై పోలీసులకు సమాచారం ఇచ్చాడు. రూరల్ ఏఎస్సై రమేశ్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

కారు బైక్ ఢీ.. ఒకరి పరిస్థితి విషమం

మరిపెడ రూరల్: ఓ కారు బైక్ ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడికి గాయాలు కాగా, మరో యువకుడి పరిస్థితి విషమంగా ఉంది. ఈసంఘటన జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి వస్తున్న ఓ కారు వయా మరిపెడ మీదుగా దోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి వెళ్తోంది. ఈక్రమంలో మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన సాకేత్, ప్రవీణ్‌లు ఓ బైక్‌పై పని నిమిత్తం తండధర్మారం వెళ్లి మరిపెడ వైపుగా వస్తున్నారు. ఈక్రమంలో ఎదురుగా వస్తున్న కారుకు బైక్ ఢీకొట్టింది. బైక్‌పై వెళ్తున్న సాకేత్, మరో యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. సాకేత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

కేసముద్రం: రోడ్డుపై ఉన్న గుంతలో రెండు ద్విచక్రవాహనాలు పడడంతో నలుగురికి గాయాలైన సంఘటన మండలంలోని తావుర్యాతండాజీపీ శివారు మూలస్తంభతండా వద్ద సోమవారం రాత్రి చోటుచేసుకుంది. నర్సింహులపేటకు చెందిన భార్యాభర్తలు బైక్‌పై ఇనుగుర్తి మీదుగా ఉప్పరపల్లికి వెళ్తున్న క్రమంలో మూలస్తంభ తండావద్ద ప్రధాన రహదారిపై గుంతలో బైక్‌పడింది. దీంతో వారిద్దరికి తలకు, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. కొద్దిసేపటి తర్వాత కేసముద్రంస్టేషన్‌కి చెందిన భార్యాభర్తలు బైక్‌పై వెళ్తుండగా అదే గుంతలో బైక్ పడటంతో కిందపడ్డారు. దీంతో వారిద్దరికి గాయాలయ్యాయి. గాయాలైన వారిని ఆస్పత్రికి తరలించారు.

లారీ ఢీకొని మహిళకు తీవ్రగాయాలు


ఘటన స్థలం వద్ద ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్: లారీ ఢీకొని మహిళకు తీవ్రగాయాలైన సంఘటన జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. జిల్లా కేంద్రానికి చెందిన ఒబిలిశెట్టి సంధ్య తన కుమారుడు దక్షిత్‌ని తీసుకుని తన మరిది కుందన్ ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్నారు. వెనకాలే ఓ లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి కొంతదూరం ఈడ్చుకెళ్లింది. దీంతో సంధ్యకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ట్రాఫిక్ జామ్ ఏర్పడగా.. అటువైపుగా క్యాంపు కార్యాలయానికి వెళ్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ వాహనం ఆపి అక్కడే ఉన్న సీఐ దేవేందర్‌తో మాట్లాడి.. దగ్గరుండి సమస్యను క్లియర్ చేశారు. ప్రమాదానికి కారణమైన లారీని ఎస్పీ ఆదేశాల మేరకు టౌన్ సీఐ పోలీసు స్టేషన్ తరలించారు.

పెండింగ్ డీఏ విడుదల చేయాలి

మహబూబాబాద్ అర్బన్: ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.

నేడు భారత్ బంద్

మరిపెడ/తొర్రూరు: ఎస్సీ వర్గీకరణపై పునఃసమీక్ష జరపాలని దేశవ్యాప్తంగా నేడు బుధవారం చేపట్టే భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమళ్ల మహేష్, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ఈదునూరి ప్రసాద్ మంగళవారం తెలిపారు.